క్లుప్తంగా

ఎంపీకి 'ఆపరేషన్ సింధూర్' శాలువా అందజేత



సిరిసిల్ల: సిరిసిల్ల చేనేత కళాకారుడు నల్ల విజయ్ కుమార్ తాను చేనేత మగ్గంపై నేసిన అగ్గిపెట్టెలో ఇమిడే 'ఆపరేషన్ సింధూర్' బంగారు పోగుల శాలువాను ఆదివారం మెదక్ ఎంపీ రఘునందన్‌రావుకు అందించారు. ఈనెల 7న ఢిల్లీలో చేనేత దినోత్సవం సందర్భంగా ప్రధాని మోదీకి ఈ శాలువాను అందించనున్నారు. 2 గ్రాముల బంగారం పోగులు, పట్టుజరి నూలుతో రెండు మీటర్ల పొడవు, 36 ఇంచుల వెడల్పు, 80 గ్రాముల బరువుతో శాలువాను విజయ్‌కుమార్ నేశారు. పహల్గాంలో ఉగ్రదాడి ముష్కరులను భారత సైన్యం హతమార్చిన నేపథ్యంలో ఈ శాలు వాపై 'ఆపరేషన్ సింధూర్' చిత్రాన్ని ఆవిష్కరించారు. అద్భుతంగా పసిడి పోగులతో అగ్గిపెట్టెలో ఇమిడే శాలువాను నేసిన నేతకళా కారుడిని రఘునందన్ రావు అభినందించారు.

మారసం అధ్యక్షుడి ఎన్నిక



మారసం నూతన కార్యవర్గ బృందం

సిరిసిల్లకల్చరల్: మానేరు రచయితల సంఘం నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఎన్నుకున్నారు. సంఘం వ్యవస్థాపక కార్యదర్శి డాక్టర్ పత్తిపాక మోహన్ ఆధ్వర్యంలో గీతానగర్ జెడ్పీ హైస్కూల్‌లో నిర్వహించిన సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా పాత్రికేయుడు, న్యాయవాది గెంట్యాల భూమేశ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షుడిగా టీవీ నారాయణ, కార్య నిర్వాహక అధ్యక్షురాలిగా డాక్టర్ కందేపి రాణీప్రసాద్, గుడిమల్ల శ్రీమతి, ఉపాధ్యక్షుడిగా చిటికెన కిరణ్‌కుమార్, బూర దేవానంద్, అనితా చరణ్, ప్రధాన కార్యదర్శిగా ఆడెపు లక్ష్మణ్, నిర్వాహక కార్యదర్శిగా జిందం అశోక్, ఆర్థిక కార్యదర్శిగా ఎలగొండ రవి, సంయుక్త కార్యదర్శులుగా అల్లె రమేశ్, దూడం గణేశ్, సంయుక్త కార్యదర్శిగా అంకారపు రవి, యువజన కార్యదర్శిగా సౌమ్య ఎంపికయ్యారు. కార్యవర్గ సభ్యులుగా పోకల సాయికుమార్, కామారపు శ్రీనివాస్, మోత్కుల భాగ్య, ధరణి, సుమన చక్రవర్తి, గుండెల్లి వంశీ, దేవరాజం, నర్సింహులు, ఆకుల సౌమ్యను ఎన్నుకున్నారు.

ఎరువులు సిద్ధం



వేములవాడ రూరల్: రైతులకు సరిపోయే ఎరువులు తమ సొసైటీలో సిద్ధంగా ఉన్నాయని, అధిక ధరలకు బ్లాక్‌లో కొనుగోలు చేయవద్దంటూ పీఏసీఎస్ చైర్మన్ ఏనుగు తిరుపతిరెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేములవాడ సొసైటీ తరఫున ఐదు గోదాములు నిర్మించామని, ఎరువులను సిద్ధంగా ఉంచినట్లు ఆయన పేర్కొన్నారు. ప్రతీ రైతుకు ఎకరానికి యూరియా బస్తాను, రూ.266 చొప్పున సొసైటీ అందజేస్తున్నట్లు తెలిపారు. కొంతమంది రైతులు బ్లాక్‌లో ప్రైవేట్ వ్యాపారుల వద్ద అధిక ధరలకు కొనుగోలు చేస్తున్నారని, అధిక ధరలకు కొనుగోలు చేయవద్దన్నారు. వట్టెంల, శాత్రాజుపల్లి, నూకలమర్రి, చెక్కపల్లి, వేములవాడ ప్రాంతాల్లో సొసైటీల్లో ఉన్నాయని, ఆ ప్రాంత రైతులు వారికి అందుబాటులో ఉన్న గోదాముల్లోనే కొనుగోలు చేసుకోవచ్చని ఆయన పేర్కొన్నారు.

నియామకం



వేములవాడ: పట్టణానికి చెందిన చెందిన వారాల దేవయ్యను రాష్ట్ర మున్నూరుకాపు సంఘం కార్యదర్శిగా నియమిస్తూ ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు పుట్టం పురుషోత్తం ఆదివారం హైదరాబాద్‌లో జరిగిన రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో నియామకపత్రం అందజేశారు. దేవయ్య మాట్లాడుతూ తనపై నమ్మంతో రాష్ట్ర కార్యదర్శిగా నియమించినందుకు రాష్ట్ర కార్యవర్గానికి కృతజ్ఞతలు తెలిపారు. దేవయ్యకు వేములవాడ పుర ప్రముఖులు శుభాకాంక్షలు తెలిపారు.

నియామకపత్రాలు అందజేత

ఇల్లంతకుంట: మండలంలోని అనంతగిరి పోచమ్మ ఆలయానికి రీనోవేషన్ కమిటీ సభ్యులుగా ఎన్నికైన వారికి ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ నియామకపత్రాలను మానకొండూర్ కార్యాలయంలో అందజేశారు. ఆలయ రీనోవేషన్ కమిటీ మెంబర్లుగా కోలాపురి అనంతగిరి, గొట్టేపర్తి ముత్యం గౌడ్, చేని పోచవ్వ, కుంభం ముత్తయ్య, మిరుదొడ్డి శంకరయ్య, ఎలుకపల్లి మల్లయ్య, పల్లె తిరుపతిరెడ్డి, లను ఆలయ మెంబర్లుగా నియమిస్తూ దేవాదాయ శాఖ ఉత్తర్వులు జారీచేశారు.

ప్రింటర్ వితరణ

ఇల్లంతకుంట: కందికట్కూర్ హరిజనవాడ ప్రాథమిక పాఠశాలకు ఆదివారం కెనాన్ ప్రింటర్ అందజేశారు. రూ.15 వేల విలువైన ప్రింటర్‌ను వితరణగా అందజేశారు. బూర్ల శంకర్, సుజాత, త్రిపాటి, నిక్షిత్, హెచ్‌ఎం రవీందర్ రెడ్డి, మాజీసర్పంచ్ ముత్యం అమర్, తదితరులు పాల్గొన్నారు.

- ఆపన్నహస్తం కోసం ఎదురుచూపులు
- రోడ్డు ప్రమాదంలో కాలు కోల్పోయిన తండ్రి
- షుగర్ వ్యాధితో కొడుకు కాలు తొలగింపు
- మంచానికే పరిమితమైన కుటుంబ పెద్దలు
- సాయం చేయాలని వేడుకుంటున్న కుటుంబ సభ్యులు

వెక్కిరించిన విధి



మంచానికే పరిమితమైన తండ్రి బాద రాము



మంచానికే పరిమితమైన కొడుకు బాద గోపాల్

ఎల్లారెడ్డిపేట: విధి వక్రీకరించడం అంటే ఇదేనేమో. అప్పటి వరకు ఎలాంటి బెరుకు లేకుండా కాలం గడుపుతున్న కుటుంబాన్ని ఒక్క సంఘటన పెకిలించింది. కుటుంబానికి పెద్దదిక్కుగా నిలిచిని తండ్రీ కొడుకులు కాళ్లు కోల్పోయి మంచానికే పరిమితమయ్యారు. కుటుంబానికి పెద్దదిక్కుగా నిలిచిన ఇద్దరు కాళ్లు కోల్పోవడంతో ఆ కుటుంబం రోడ్డున పడింది. ఇద్దరిని కాపాడుకునేందుకు దాతల సాయం కోసం వేడుకుంటుంది. ఎల్లారెడ్డిపేట మండల కేంద్రానికి చెందిన తండ్రీకొడుకులు బాద రాములు, బాద గోపాల్. రాములు స్థానిక తహసీల్దార్ ఆఫీస్‌లో వీఆర్ఏగా విధులు నిర్వర్తించేవాడు. నెల రోజుల క్రితం బైక్‌పై వెళ్తుండగా మరో బైక్ ఢీకొట్టడంతో కాలు నుజ్జునుజ్జయ్యింది. హైదరాబాద్‌కు తరలించగా వైద్యులు కుడి కాలును తొలగించారు. కొడుకు బాద గోపాల్ వ్యవసాయ పనులు చేస్తుండగా కుడికాలు వేలికి ఇన్‌ఫెక్షన్ సోకింది. షుగర్ వ్యాధి ఉండడంతో రెండేళ్ల క్రితమే కుడి కాలును వైద్యులు తీసేశారు. ఇంటికి పెద్దదిక్కుగా ఉండాల్సిన ఇద్దరు కాళ్లు కోల్పోయి మంచాలకే పరిమితమయ్యారు. దీంతో ఆ కుటుంబం దీన స్థితిలో ఉంది. రాములు భార్య వరవ్వ, గోపాల్ భార్య రమలపైనే కుటుంబ భారం పడింది. మూడుల నెలల క్రితం అప్పు చేసి గోపాల్ కొడకును గల్ఫ్ పంపించారు. ఆ కుటుంబం తీవ్ర ఇబ్బందుల్లో ఉంది. దాతలు స్పందించి ఆదుకోవాలని వారు కోరుతున్నారు. కాగా ప్రభుత్వం స్పందించి రాములు ఉద్యోగం కోడలు రమకు ఇచ్చి ఆదుకోవాలని కుటుంబ సభ్యులు వేడుకుంటున్నారు.



ముస్తాబాద్: మండలంలోని ఆవునూర్ అంగన్‌వాడీ కేంద్రంలో జారుడు బండ ప్రమాదకరంగా ఉంది. జారుడు బండ కింద ఇసుక లేదు. దీనిపై ఆడుకునే పిల్లలు గాయాలపాలవుతున్నారు. అధికారులు స్పందించి జారుడు బండ ఆవరణలో ఇసుక పోయించాలని చిన్నారుల తల్లిదండ్రులు కోరుతున్నారు. అలాగే ఆట వస్తువులు శిథిలమయ్యాయని, వాటిని బాగు చేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారి :
అంజలి, సూపర్‌వైజర్, ఐసీడీఎస్ సెల్ : 8106307180

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటినుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్లు: 9440243048, 9705346626

బీఆర్ఎస్ నాయకులు నోరు అదుపులో పెట్టుకోవాలి



వేములవాడ అర్బన్ : ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ లబ్ధిదారులకు 144 ఇందిరమ్మ ఇళ్ల పట్టాలను పంపిణీ చేస్తే బీఆర్ఎస్ నాయకులు జీర్ణించుకోలేకపోతున్నారని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు చంద్రగిరి శ్రీనివాస్ అన్నారు. పట్టణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. బీఆర్ఎస్ నాయకులు నోరు అదుపులో పెట్టుకోవాలన్నారు. మొదటి విడుదల భాగంగా 144 మంది లబ్ధిదారులకు పట్టాలు అందసినట్లు తెలిపారు. రెండో విడత 600 పైచిలుకు, మూడవ విడత మిగతా లబ్ధిదారులకు అందజేనున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు వైస్ చైర్మన్ కనికరపు రాకేష్, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సాగరం వెంకటస్వామి నాయకులు కూరగాయల కొమురయ్య, బింగి మహేశ్, తూము మధు, పులక్కం రాజు, ఇప్ప పుల అజయ్, నామాల లక్ష్మీరాజు, కట్కూరి శ్రీనివాస్, నాగుల విష్ణు తదితరులు ఉన్నారు.

ప్రైవేట్ పాఠశాలల బంద్‌కు సహకరించండి

వేములవాడఅర్బన్: పట్టణంలో పలు విద్యాసంస్థలు 2025–26 విద్యాసంవత్సరానికి ఎలాంటి అనుమతులు పొందకుండానే తరగతులు నిర్వహిస్తున్నా అధికారులు చర్యలు తీసుకోకపోవడాన్ని నిరసిస్తూ సోమవారం ప్రైవేట్ పాఠశాలల బంద్ చేపడుతున్నట్లు ట్రస్మా నాయకులు తెలిపారు. ఈమేరకు ఆదివారం ప్రకటన విడుదల చేశారు. విద్యాసంవత్సరం ఆరంభం నుంచే అనుమతులు లేని పాఠశాలలపై ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదన్నారు. అనుమతి లేని పాఠశాలల్లోని విద్యార్థుల భవిష్యత్ ఇబ్బంది కాకూడదనే ఉద్దేశంతోనే ఈ బంద్ చేపడుతున్నట్లు పేర్కొన్నారు. సోషల్ మీడియాలో తల్లిదండ్రులను తప్పుదోవ పట్టిస్తూ అనుమతి లేని పాఠశాలలే గొప్పవిగా ప్రచారం చేసుకోవడాన్ని తీవ్రంగా ఖండించారు. ప్రైవేట్ పాఠశాలల బంద్‌కు తల్లిదండ్రులు సహకరించాలని కోరారు.

నీటి ఇబ్బందులు తప్పించాలి

సిరిసిల్లటౌన్: పట్టణంలో రెండు రోజుల నుంచి నల్ల నీళ్లు రావడం లేదని సీపీఎం జిల్లా కార్యదర్శి మూషం రమేశ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్టీ కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో మాట్లాడారు. మున్సిపల్ అధికారులు తాత్కాలికంగా తాగునీటి ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేయడం లేదన్నారు. రెండు రోజులుగా సిరిసిల్లలో మిషన్ భగీరథ నీళ్లు రావడం లేదన్నారు. కోడం రమణ, నక్క దేవదాసు పాల్గొన్నారు.

సంక్షేమం, అభివృద్ధే లక్ష్యం



మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

తంగళ్లపల్లి: సంక్షేమం, అభివృద్ధే కాంగ్రెస్ లక్ష్యమని పార్టీ మండల అధ్యక్షుడు ప్రవీణ్ జే టోని అన్నారు. ఆదివారం మండలంలోని తంగళ్లపల్లి, అంకిరెడ్డి పల్లె, తాడూర్ గ్రామాల్లో కాంగ్రెస్ గ్రామశాఖ సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా టోని మాట్లాడుతూ రానున్న స్థానిక ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలన్నారు. సిరిసిల్ల ఏఎంసీ వైస్ చైర్మన్ నేరెళ్ల నర్సింగం గౌడ్, నాయకులు కల్లెం మధు, రెడ్డిమల్ల సధాకర్, పూర్మాని లింగా రెడ్డి, రాజు, మచ్చ శ్రీనివాస్, రాజశేఖర్, శ్రీకాంత్ గౌడ్, ప్రశాంత్, జలందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సీసీరోడ్డు పనులు ప్రారంభం

ఇల్లంతకుంట: సోమారంపేటలో సీసీరోడ్డు పనులను ఆదివారం బీజేపీ నాయకులు ప్రారంభించారు. గ్రామం నుంచి శ్మశానవాటిక వరకు సీసీరోడ్డు కోసం రూ.5లక్షల ఎన్ఆర్ఈజీఎస్ నిధులను కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ మంజూరు చేశారు. బీజేపీ మండల అధ్యక్షుడు భూమల్ల అనిల్ కుమార్, కాసం శ్రీనివాసరెడ్డి, కొత్త శ్రీనివాసరెడ్డి, దుద్దెడ రాజు, రఘుపతి, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ మద్దతుదారులకే 'డబుల్' ఇళ్లు



మాట్లాడుతున్న రామతీర్థపు రాజు

వేములవాడఅర్బన్: వేములవాడలో డబుల్‌బెడ్ రూమ్ ఇళ్ల పంపిణీలో సగానికి పైగా కాంగ్రెస్ నాయకుల బంధువులు, మద్దతుదారులకే ఇళ్లు కేటాయించారని మాజీ సెస్ డైరెక్టర్ రామతీర్థపు రాజు, బీఆర్ఎస్ పార్టీ పట్టణ ప్రధానకార్యదర్శి కందుల క్రాంతి కుమార్, మాజీ కౌన్సిలర్ నిమ్మశెట్టి విజయ్ అన్నారు. పట్టణంలోని ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. నిర్మాణం సగంలోనే ఉండగా, కేవలం రానున్న మున్సిపల్ ఎన్నికల ఓట్లకోసమే ఇళ్లు పంపిణీ చేయడం సరికాదన్నారు. ఇళ్ల పంపిణీలో పూర్తిగా అవకతవకలు జరిగాయన్నారు. సమావేశంలో నాయకులు జోగిని శంకర్,వెంకటేశం, శ్రీనివాస్ తదితరులున్నారు.

స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధంగా ఉండాలి

గంభీరావుపేట: త్వరలో నిర్వహించనున్న స్థానిక సంస్థల ఎన్నికలకు కాంగ్రెస్ పార్టీ నాయకులు సిద్ధంగా ఉండాలని బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దొమ్మాటి నర్సయ్య అన్నారు. మండలకేంద్రంలో ఆదివారం మండల పార్టీ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం జరిగింది. కాంగ్రెస్ పార్టీ చేపట్టిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లి స్థానిక సంస్థల ఎన్నికల్లో అభ్యర్థులను గెలిపించుకోవాలన్నారు. మండలశాఖ అధ్యక్షుడు హమీద్, జిల్లా ఉపాధ్యక్షుడు కొమిరిశెట్టి తిరుపతి, జిల్లా ప్రధాన కార్యదర్శి రాంచంద్రారెడ్డి, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్శ హన్మండ్లు, కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.


ఆర్ఎంపీ, పీఎంపీ కార్యవర్గం



ఎన్నికైన కార్యవర్గం

ఇల్లంతకుంట: మండలంలోని ఆర్ఎంపీ పీఎంపీలు ఆదివారం తమ సంఘ భవనంలో సమావేశమై కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. మండల ఆర్ఎంపీ పీఎంపీ అధ్యక్షుడిగా దుద్దెడ రాజు గౌడ్, ప్రధాన కార్యదర్శిగా అగ్గిరాజు, కోశాధికారిగా వెంకటస్వామి ఎన్నికయ్యారు. లింగంపల్లి మల్లయ్య, రేపాక కనకయ్య, ఒల్లాలరాజు, ఆంజనేయులు, కనకయ్య, మల్లారెడ్డి, గరిగె లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత



రుద్రంగి: మండలకేంద్రానికి చెందిన దాసరి భూమేష్ ఇటీవల గుండెపోటుతో మృతిచెందాడు. 2002–2003లో పదో తరగతి చదివిన తోటి స్నేహితులు ఎస్సై శ్రీనివాస్ చేతులమీదుగా రూ.లక్ష ఆర్థిక సాయం, 25 కేజీల బియ్యాన్ని ఆదివారం బాధిత కుటుంబానికి అందజేశారు. దాతలు ఆర్థికసాయం అందించి ఆదుకోవాలని కోరారు. ఇక్కడ పుటుకపు సురేశ్, పులి రాజేశ్, మీసాల మల్లేశం, సుడిగేపు పరుశరాములు, కోరుట్ల రమేశ్, కాసోజు గణేశ్, నలుమచు రాజు, దేవయ్య, రవి, గంగరాజం ఉన్నారు.

ఎల్లారెడ్డిపేట: మండలంలోని దుమాలకు చెందిన పంచాయతీ పంపు డ్రైవర్ కోరుకుంట్ల వినోద్‌కుమార్ అనారోగ్యంతో బాధపడుతుండగా, గ్రామస్తులు ఆర్థికసాయం రూ. 19,500 నగదును అందించి ఉదారత చాటుకున్నారు. మాజీ సర్పంచ్ కదిరే రజిత, నాయకులు శ్రీనివాస్, దావిద్, సూర్యం, ప్రసాద్, సకినాల నారాయణ, అందే చంద్రయ్య, గుంటి ఆగం, నిమ్మల బాబు, రవి, బాల్‌రాజు, మధు, ఆంజనేయులున్నారు.

సంక్షిప్త వార్తలు

• ధ్యాన మందిరం ప్రారంభం



బోయినపల్లి: మండలకేంద్రంలోని శ్రీ శ్రీ పరమహంస రామనంద స్వామి యోగాశ్రమంలో ముక్తానంద స్వామి ఆధ్వర్యంలో ఆదివారం శ్రీ గీత ధ్యాన జ్ఞాన మందిరాన్ని ముక్తానందస్వామితో పాటు పలువురు స్వాములు ప్రారంభించారు. ఈ సందర్భంగా పుణ్యాహవచనం ,యజ్ఞం, హోమం అభిషేకాలు నిర్వహించారు. మందిరాన్ని భక్తుల సహకారంతో నిర్మించినట్లు తెలిపారు. రాధానంద స్వామి, నారాయణ నంద స్వామి, భూపతి శ్రీనివాస్, కోడం భూమయ్య, సాయిరాం, గసికొండ దామోదర్, శ్రీ మాతా శ్రీ శివ ప్రియ హాజరై ప్రవచనాలు చదివి వినిపించారు. దూస భాస్కర్, బిల్లా రాకేష్, శ్రీపతి శ్రీనివాస్, శ్రీపతి దేవయ్య తదితర భక్తులు పాల్గొన్నారు.

• నాగారపు శ్రీనివాస్‌కు అవార్డు

వేములవాడ అర్బన్: వేములవాడ మండలంలోని అగ్రహారంలో హనుమాన్ ఆలయంలో కార్యనిర్వాహణ అధికారిగా విధులు నిర్వర్తిస్తున్న కరీంనగర్ జిల్లా గంగాధర మండలం గోపాలరావుపల్లికి చెందిన శ్రీ నాగారపు శ్రీనివాస్‌కు స్వాతంత్ర్య దినోత్సవ సువర్ణ కంకణ అవార్డు ప్రదానం చేశారు. హైదరాబాద్ త్యాగరాయ గాన సభలో నిర్వహించిన కార్యక్రమంలో ఈ పురస్కారం అందజేశారు.

• విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవాలు ప్రారంభం

కోనరావుపేట: కొలనూర్‌లో యంత్ర, విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి.కలశస్థాపన, స్థాపిత మంటప దేవారాధన తదితర కార్యక్రమాలు నిర్వహించారు. సోమవారం యంత్ర, విగ్రహ ప్రతిష్ఠాపన తదితర కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు పేర్కొన్నారు.

• రేషన్ కార్డులు పంపిణీ

ముస్తాబాద్: పేదలకు ఆహార భద్రత కల్పించిన ఘనత కాంగ్రెస్‌కే దక్కిందని ఆపార్టీ మండల అధ్యక్షుడు యెల్ల బాల్‌రెడ్డి అన్నారు. మద్దికుంటలో రేషన్ కార్డులను ఆదివారం పంపిణీ చేశారు. ఏఎంసీ చైర్పర్సన్ తలారి రాణి, గ్రామశాఖ అధ్యక్షుడు కొండయ్య, గజ్జెల రాజు, సత్తయ్యగౌడ్, నర్సింలు, బాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

• అక్రమ నగదు నిల్వల పట్టివేతంటూ పుకార్లు

వేములవాడ: పట్టణంలో భారీ ఎత్తున అక్రమ నగదు నిల్వలను పట్టుకున్నట్లు ఆదివారం పుకార్లు షికార్లు చేశాయి. ఓ వ్యాపారి వద్ద దాదాపు రూ.5 కోట్లు అక్రమ నగదు ఉందని, దాన్ని అధికారులు పట్టుకున్నట్లుగా ప్రచారం జరగడంతో పట్టణంలో చర్చనీయాంశమైంది. ఈ విషయమై వేములవాడ టౌన్ సీఐ వీరప్రసాద్ వివరణ కోరగా పట్టణంలో ఎలాంటి తనిఖీలు జరగలేదని తెలిపారు. పుకార్లను ప్రజలు నమ్మవద్దని సీఐ సూచించారు.

• షానగర్‌కు తరలిన కాంగ్రెస్ నాయకులు

బోయినపల్లి: కాంగ్రెస్ మండల నాయకులు ఆదివారం రామడుగు మండలం షానగర్ గ్రామానికి తరలివెళ్లారు. షానగర్‌లో కొత్త రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వర్‌రావు, పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్ వస్తున్న నేపథ్యంలో ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆదేశాలతో తరలివెళ్లినట్లు వారు పేర్కొన్నారు.

• విజయవంతం చేయాలి

రుద్రంగి: మండలకేంద్రంలో చేయూత పెన్షన్‌దారులు, వృద్ధులు, వికలాంగులు, వితంతువులు, బీడీ కార్మికులు, గీత కార్మికుల సమావేశం మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు దయ్యాల నారాయణ మాదిగ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించారు. ఎమ్మార్పీఎస్ రాష్ట నాయకుడు ఆవునూరి ప్రభాకర్ మాదిగ, ఎంఎస్పీ జిల్లా అధ్యక్షుడు ఖానాపూర్ లక్ష్మణ్, ఎమ్మార్పీఎస్ కన్వీనర్ ఎలగందుల భిక్షపతి హాజరై మాట్లాడారు. ఈనెల 13న హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో జరిగే వికలాంగులు, చేయూత పెన్షన్ దారుల మహా గర్జన సభను విజయవంతం చేయాలన్నారు. చందుర్తి మండల అధ్యక్షుడు తర్రె శంకరయ్య మాదిగ, తర్రె మునీందర్, రొమల గంగారెడ్డి, గసికంటి గంగరాజం, సింగారపు గంగరాజం, రమేశ్, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

• మొక్కలు పంపిణీ

ఎల్లారెడ్డిపేట: ప్రతీ ఒక్కరూ సామాజిక బాధ్యతగా మొక్కలు నాటాలని పర్యావరణ ప్రేమికుడు, సామాజిక కార్యకర్త దుంపెన రమేశ్ అన్నారు. మండలకేంద్రంలో ఆదివారం రమేశ్ ఇంటింటికీ వివిధ రకాల ఐదు వందల మొక్కలు పంపిణీ చేశారు. ప్రతి ఇంటా ఐదు మొక్కలు సంరక్షించాలని కోరారు.

ప్రైవేట్ పాఠశాలల బంద్‌ను విరమించుకోవాలి



మాట్లాడుతున్న బీఆర్ఎస్వీ నాయకులు

వేములవాడఅర్బన్: పట్టణంలోని ప్రైవేట్ పాఠశాలల సంఘం అనుమతులు లేకుండా నడుస్తున్న పాఠశాలలు బంద్ చేయాలని, పర్మిషన్ ఉన్న పాఠశాలలు బంద్‌కు పిలుపునివ్వడం సరికాదని బీఆర్ఎస్వీ నియోజకవర్గ నాయకుడు పోతు అనిల్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్మిషన్ ఉన్న పాఠశాలలు మూడు రోజులు బంద్ చేస్తే విద్యార్థుల భవిష్యత్ ఏమవుతుందన్నారు. విద్యార్థుల భవిష్యత్‌ను దృష్టిలో ఉంచుకుని పాఠశాల యాజమాన్యాలు నిర్ణయం తీసుకోవాలన్నారు. అనుమతిలేని పాఠశాలల వివరాలను మండల విద్యాధికారికి ఇంతకుముందే ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు తుమ్మల దీలీప్, పర్వేజ్, రాకేశ్ తదితరులు ఉన్నారు.

'స్థానిక' ఎన్నికల్లో కాంగ్రెస్‌కు గుణపాఠం తప్పదు



నియామక పత్రాలు అందిస్తున్న భాస్కర్ గౌడ్

తంగళ్లపల్లి: రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలంటే బీఆర్ఎస్ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని కేటీఆర్ సేన మండల అధ్యక్షుడు నందగిరి భాస్కర్ గౌడ్ అన్నారు. ఆదివారం మండలంలోని ఓబులాపూర్‌లో కేటీఆర్ సేన గ్రామశాఖ అధ్యక్షుడిగా వొడ్నాల మహేశ్‌ను నియమించారు. ఈ సందర్భంగా భాస్కర్ గౌడ్ మాట్లాడుతూ కేటీఆర్ మంత్రిగా, ఎమ్మెల్యేగా సిరిసిల్ల నియోజకవర్గానికి చేసిన అభివృద్ధిని, సంక్షేమ పథకాలను గురించి ప్రతి గడపకూ అవగాహన కల్పిస్తామన్నారు. రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు దోమల కొమురయ్య, నాయకులు కొత్త సంతోష్ గౌడ్, గోగు మల్లేశం, బొమ్మ దేవయ్య, నందగిరి నాగరాజు, సురేందర్, దోమల హరీశ్, వంశీ, వొ డ్నాల శ్రీకాంత్, తొట్ల శివాజీ, పోచంపల్లి కిషన్, నితి న్, పరుస ప్రశాంత్, నవీన్, గుగ్గిళ్ల ప్రశాంత్, అల్వాల చింటు, కొత్త అజయ్ తదితరులు పాల్గొన్నారు.

అథ్లెటిక్స్ పోటీల్లో ప్రతిభ



మెడల్స్‌తో జిల్లా క్రీడాకారులు

సిరిసిల్లఅర్బన్/ఎల్లారెడ్డిపేట: హైదరాబాద్ జింఖానా ఫుట్బాల్ గ్రౌండ్‌లో మా అసోసియేషన్ తెలంగాణ చాంపియన్‌షిప్ ఆధ్వర్యంలో నిర్వహించిన అథ్లెటిక్స్ పోటీల్లో జిల్లా మాస్టర్ అసోసియేషన్ క్రీడాకారులు పాల్గొని పలు విభాగాల్లో ప్రతిభ కనబర్చి మెడల్స్ సాధించనట్లు మా అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మునీందర్‌రెడ్డి తెలిపారు. ఎం.లక్ష్మి 65 కేజీల విభాగంలో, 1500 మీటర్స్ రన్నింగ్‌లో గోల్డ్ మెడల్ సాధించారు. అలాగే 3 వేల వాక్ లో విభాగంలో సిల్వర్ మెడల్, జెట్టి మహేందర్ లాంగ్ జంపులో గోల్డ్ మెడల్, 400 మీటర్లలో సిల్వర్, లావణ్య 1500 మీటర్ల పరుగుపందెంలో గోల్డ్ మెడల్, 3వేల వాక్‌లో గోల్డ్ మెడల్, సాధించారు. అశోక్ 3 వేల వాక్‌లో గోల్డ్ మెడల్, 1500 మీటర్స్‌లో సిల్వర్, సుల్తానా 1500 మీటర్లలో గోల్డ్ మెడల్, 3 వేల వాక్‌లో సిల్వర్ మెడల్ సాధించినట్లు తెలిపారు.

ఇంటింటా పథకాలను వివరించాలి



ముస్తాబాద్‌లో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న బీజేపీ నాయకులు

ముస్తాబాద్: ఇంటింటా కేంద్ర ప్రభుత్వ పథకాలను వివరించాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి అన్నారు. మండలకేంద్రంలో బీజేపీ సంపర్క్ అభియాన్‌ను ఆదివారం ప్రారంభించారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా గోపి మాట్లాడుతూ ఇంటింటా కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేయాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీదే విజయమన్నారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మట్ట వెంకటేశ్వర్‌రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ కరెడ్ల మల్లారెడ్డి, మండ ప్రధాన కార్యదర్శి ఎదునూరి గోపి, సంతోష్‌రెడ్డి, మెరుగు అంజాగౌడ్, యెల్ల గిరి, చిట్నేని శ్రీనివాస్‌రావు, మహేందర్, నరేశ్, మల్లేశ్, మహేశ్, తిరుపతి, ప్రశాంత్, పద్మ, తదితరులు పాల్గొన్నారు.

సిరిసిల్ల అర్బన్ : పట్టణంలోని అన్ని వార్డుల్లో బీజేపీ బలోపేతానికి ప్రతీ కార్యకర్త కృషిచేయాలని ఆ పార్టీ పట్టణ అధ్యక్షుడు దుమాల శ్రీకాంత్ అన్నారు. 20వ వార్డు సాయినగర్‌లో చొక్కి శ్రీనివాస్ ఆధ్వర్యంలో బీజేపీ జెండాను ఆవిష్కరించారు.

ఎల్లారెడ్డిపేట: కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టి అమలుచేస్తున్న పథకాలను ఇంటింటికీ అందేలా కార్యకర్తలు కృషి చేయాలని బీజేపీ పార్టీ మండల అధ్యక్షుడు రేపాక రామచంద్రారెడ్డి అన్నారు. మండలకేంద్రంలోని 10వ బూత్ అధ్యక్షురాలు మాలోత్ స్వరూప ఆధ్వర్యంలో బీజేపీ మహా సంపార్క్ అభియాన్‌లో భాగంగా ఇంటింటా పథకాలపై ప్రచారం నిర్వహించారు. జిల్లా కార్యదర్శి మద్దుల బుగ్గారెడ్డి, నాయకులు కిరణ్‌నాయక్, సత్యంరెడ్డి, పర్శరాం రెడ్డి, బూత్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

గంభీరావుపేట: మండల కేంద్రంలో బీజేపీ మండల శాఖ అధ్యక్షుడు కోడె రమేశ్ ఆధ్వర్యంలో బీజేపీ మహా సంపార్క్ కరపత్రాల పంపిణీ చేపట్టారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి కరపత్రాల ఆవిష్కరణ చేశారు. మండల మాజీ అధ్యక్షుడు గంట అశోక్, జిల్లా అధికార ప్రతినిధి దేవసాని కృష్ణ, ప్రసాద్‌రెడ్డి, మైనార్టీ జిల్లా మోర్చా అధ్యక్షుడు వాజీద్ హుస్సేన్, నాయకులు

బోయినపల్లి: ప్రధాని మోదీ పాలనలో సాధించిన ప్రగతిని, చేపట్టిన అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించడమే ఇంటింటికీ బీజేపీ లక్ష్యమని పార్టీ మండల అధ్యక్షుడు ఎడపల్లి పరశురామ్ పేర్కొన్నారు. మండలకేంద్రంలో పరశురామ్ ఆధ్వర్యంలో ఇంటింటా బీజేపీ నిర్వహించారు. మాజీ మండలాధ్యక్షుడు గుడి రవీందర్ రెడ్డి, నాయకులు క్యాతం తిరుపతిరెడ్డి, రాజురీ కిరణ్, జువ్వెంతుల శ్రీనివాస్ రెడ్డి, తదితరులున్నారు.

విద్యుత్ షాక్‌తో గేదె మృతి

తంగళ్లపల్లి: మండలకేంద్రానికి చెందిన బూడిద నర్సయ్య అనే రైతుకు చెందిన గేదె ఆదివారం విద్యుత్‌షాక్‌తో మృతిచెందింది. అధికారులు స్పందించి తనకు నష్ట పరిహారం అందించాలని రైతు నర్సయ్య కోరాడు.